విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు బ్యూరో, మండలలా , జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహావంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

RNI NO.TELTEL/2023/88524
మెదక్ టుడే
తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now! 9494117870

RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

ఆదివారం, జూలై 27 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 284

### పాక్ సైనికులపై ఫిరంగుల వర్షం

## కార్గిల్ యుద్ధంలో భారత్ విజయం

**జమ్ముకశ్మీర్ :** కార్గిల్ 26వ విజయ్ దివస్ నేడు. 1999 యుద్ధంలో పాకిస్థాన్‌పై భారత్ సాధించిన విజయానికి గుర్తుగా కార్గిల్ విజయ్ దివస్‌ను ప్రతి సంవత్సరం జూలై 26న జరుపుకుంటారు. ఈ సందర్భంగా యుద్ధ వీరుల త్యాగాలను దేశ ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. అమరవీరుల త్యాగాలు మరువలేనివని పేర్కొంటున్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధం గురించి ఇప్పుడు తెలుసుకుందాం..జమ్ముకశ్మీర్‌లోని కార్గిల్ కొండలను ఆక్రమించుకోవాలన్ని పాకిస్థాన్ పన్నిన కుట్రలను భారతదేశం విజయవంతంగా తిప్పికొట్టింది. దాదాపు 12 మంది పాకిస్థాన్ సైనికులు కార్గిల్ అజామ్ పోస్టును స్వాధీనం చేసుకున్నారు. ఈ పాకిస్థాన్ సైనికులను భారత్‌కు చెందిన ఒకర గొర్రెల కాపరి గుర్తించి భారత ఆర్మీ సిబ్బందికి సమాచారం ఇచ్చాడు. దాంతో పాకిస్థాన్ సైన్యం చొరబాటు గురించి సమాచారం వచ్చింది. దాంతో 'ఆపరేషన్ విజయ్' చేపట్టేందుకు భారత సైన్యం సన్నాహాలు ప్రారంభించింది. 1999 మే 3 న ప్రారంభమైన ఈ




యుద్ధం దాదాపు మూడు నెలల పాటూ సాగింది. యుద్ధంలో భారత సైన్యం పాకిస్థాన్ తోక ముడిచి పారిపోయేలా చేసి కార్గిల్ కొండలను రక్షించారు. కార్గిల్ కొండలను కాపాడుకోవడంతో జూలై 26న యుద్ధం ముగిసింది.పాక్ సైనికులు ఎత్తైన కొండలపై కూర్చున్న కారణంగా భారత సైనికులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. శత్రు సైనికులు చూడకుండా ఉండటానికి రాత్రి వేళలో కొండలపైకి ఎక్కారు. పాకిస్థాన్ సైన్యాన్ని కార్గిల్ విడిచి పారిపోయేలా చేయడంలో ఆర్మీతోపాటు వైమానిక దళం, నావికాదళం కూడా పెద్ద పాత్ర పోషించాయి. మిగ్-29, మిరాజ్-2000 విమానాల ద్వారా వైమానిక దళం పాకిస్థాన్ సైనికులపై బాంబు దాడులు చేసి పాక్‌కు చెందిన రెండు యుద్ధ విమానాలను కూల్చివేసింది. ఆకాశం నుంచి వైమానిక దళం దాడి, భూతలం నుంచి బోఫోర్స్ ఫిరంగుల నుంచి గుండ్లతో పాకిస్థాన్ సైనికులపై వర్షం కురిపించాయి. రెండు నెలలకు పైగా కొనసాగిన ఈ యుద్ధంలో 527 మంది భారతీయ సైనికులు అమరవీరులయ్యారు. పాకిస్థాన్‌కు చెందిన 3,000 మంది సైనికులు కూడా మరణించారు. దేశాన్ని కాపాడటంలో ప్రాణాలను ఫణంగా పెట్టిన కార్గిల్‌లో విజయాన్ని నమోదుచేసిన సందర్భానికి గుర్తుగా ఏటా కార్గిల్ విజయ్ దివాస్ జరుపుకుంటున్నాం. భారతదేశం యొక్క ఈ విజయాన్ని, సైనికుల శౌర్యాన్ని గుర్తుచేసుకుంటుంటాం.

## గవర్నర్‌గా ప్రమాణం

### చేసిన అశోక్ గజపతిరాజు

**గోవా :** గోవా 20వ గవర్నర్ గా పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ మేరకు గవర్నర్ బంగ్లా దర్బార్ హాలులో ఆయనతో గోవా హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తిఅలోక్ అరాధే ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్‌తో పాటు ఆ రాష్ట్ర మంత్రివర్గం, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రులు నారా




లోకేశ్, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్, పలువురు టీడీపీ ఎంపీలు హాజరయ్యారు.

## పింఛన్లు తీసుకునే వారికి గుడ్ న్యూస్

**హైదరాబాద్ :**తెలంగాణలో పెన్షన్లపై ఆధారపడి జీవిస్తున్న వారు చాలా మంది ఉన్నారు. వృద్ధులు, వికలా ంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు ఆసరాగా నిలుస్తున్నాయి. రాష్ట్రంలో సుమారు 44లక్షల మంది పెన్షన్లను అందుకుంటున్నారు. అయితే చాలా మంది పింఛన్ తీసుకునే సమయంలో పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఫింగ ర్ ప్రింట్స్ రాక చాలా మంది వృద్ధులు పెన్షన్స్ తీసుకోలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. దీన్ని ఆసరాగా చేసుకుని పలుచోట్ల అవకతవకలు చోటుచేసుకున్న ఘటనలు లేకపోలేదు. ఈ సమస్యలపై ప్రత్యేక ఫోకస్ పెట్టిన ప్రభుత్వం.. కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. ఫేషియల్ రికగ్నిషన్ విధానాన్ని తీసుకొచ్చింది. చాలా మంది వృద్ధుల వేళ్ల రేఖలు పోవడం వల్ల ఫింగర్ ప్రింట్స్ సరిగ్గా రావడం లేదు. అందుకే ఫేషియల్ రికగ్నిషన్ విధానాన్ని అమలు చేయనుంది.తొలి దశలో 23లక్షల మందికి..తొలిదశలో పోస్టాఫిసుల్లో పెన్షన్లు తీసుకునే 23లక్షల మందికి దీన్ని అమలు చేయనున్నారు. బ్యాంకుల్లో పెన్షన్లు తీసుకుంటున్న 21 లక్షల మంది మాత్రమే పాత విధానంలోనే




పింఛన్లు తీసుకోవాల్సి ఉంటుంది. ఫేషియల్ రికగ్నిషన్ విధానానికి సంబంధించి ప్రభుత్వం ఒక యాప్‌ను తెచ్చింది. పోస్ట్ మాస్టర్లు, పంచాయతీ సెక్రటరీలు, బిల్ కలెక్టర్లకు దీనిపై ట్రైనింగ్ కూడా ఇచ్చింది. అంతేకాకుండా పోస్ట్ మాస్టర్లకు కొత్త ఫోన్లను అందించనుంది. ప్రాసెస్ ఇలా ఉంటుంది..పోస్టాఫీస్‌లో పెన్షన్ తీసుకోవడానికి వెళ్లిన వారి ఫొటో తీసి.. ఆధార్‌తో చెక్ చేసి.. యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఆ తర్వాత వారికి పెన్షన్ అందించారు. ఎవరికైన ఫొటో తీయలేని పరిస్థితి ఉంటే బయోమెట్రిక్ ద్వారా పెన్షన్ ఇస్తారు. ఫొటో, బయోమెట్రిక్ రాని వారికి పంచాయతీ కార్యదర్శుల ఫింగర్ ప్రింట్‌తో డబ్బులు అందజేస్తారు.

## జైపాల్ రెడ్డి డెమోక్రసీ అవార్డు


### ప్రదానోత్సవంలో సీఎం రేవంత్ ఉద్బోధ

**హైదరాబాద్, జులై, 26:** నాటి ఐడియాలజికల్ పాలిటిక్స్ పోయి స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి, మేనేజ్మెంట్ పాలిటిక్స్ కీరోల్ ప్లే చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు పోయి వాలంటీర్ వ్యవస్థ వస్తోందన్నారు. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్ కు ప్రమాదకరమన్న రేవంత్.. యూనివర్సిటీలలో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవస రం ఉందని అన్నారు. దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రతిపక్షాలు సహేతుకమైన సూచన చేస్తే తీసుకోవడానికి మాకు ఇబ్బంది లేదని రేవంత్ స్పష్టం చేశారు. అందుకే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవరినీ సస్పెండ్ చేయలేదని కూడా రేవంత్ రెడ్డి చెప్పారు.దేశ రాజకీయాల్లో జైపాల్ రెడ్డి ఒక నిలువెత్తు శిఖరం అని కొనియాడిన రేవంత్ రెడ్డి.. పీవీ, జైపాల్ రెడ్డి లాంటి వారి స్ఫూర్తి




తెలంగాణ రాజకీయాల్లో ఉండాలని ఆకాంక్షించారు. 'జైపాల్ రెడ్డి డెమోక్రసీ అవార్డు' ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక అంశాలపై కూలంకషంగా మాట్లాడారు. సమాచార శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ప్రసార భారతి చట్టాన్ని దేశానికి అందించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర ఉండాలని ఆయన విశ్వసించి ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. పార్లమెంట్ లో రాణించిన వారి నుంచి మేధావుల వరకు ఎవరితోనూ జైపాల్ రెడ్డి గారితో వ్యక్తిగత వైరం లేదు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా దేశ రాజకీయాల్లో బలమైన ముద్ర వేసిన వ్యక్తి జైపాల్ రెడ్డి గారు. చివరి శ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేశారు. పరిపాలనలో తీసుకురావాల్సిన మార్పులపై జైపాల్ రెడ్డి ఎక్కువ ఆలోచించే వారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కల్వకుర్తి ప్రాంతంలో విద్యుత్ అవసరమని గుర్తించి అభివృద్ధికి బాటలు వేశారు. రాజకీ యాలలో ధన ప్రవాహం తగ్గించాలని ఆయన ప్రయత్నించారు. తెలంగాణ ఏర్పాటులో ఆయన పాత్ర లేకపోతే ఇవాళ తెలంగాణ వచ్చేది కాదు. చర్చ లేకుండానే పార్లమెంట్ లో తెలంగాణ బిల్ ఆమోదించేలా జైపాల్ రెడ్డి ప్రత్యేక పాత్ర పోషించారు. జైపాల్ రెడ్డి గారి చొరవతోనే ఏర్పాటు చేశామని సోనియా గాంధీ ఒక సందర్భంలో నాతో చెప్పారు. కాంగ్రెస్ ను వీడినా, తిరిగి కాంగ్రెస్ లో చేరినా సైద్ధాంతిక విభేదాలే తప్ప.. పదవుల కోసం ఆయన పార్టీ లు మారలేదు. ' అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

### 1 నుంచి పీఈసెట్




**హైదరాబాద్ :** బీపీఈడీ, యూజీ డీపీఈడీ కోర్సుల్లోని సీట్ల భర్తీ వెబ్ కౌన్సెలింగ్ ఆగస్టు 1 నుంచి ప్రారంభంకానున్నది. ఆగస్టు 1 నుంచి 9 వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఇదే తేదీల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తారు. ఆగస్టు 6 నుంచి 8వరకు ఎన్‌సీసీ, సీఏపీ, పీహెచ్, స్పోర్ట్స్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. ఆగస్టు 10న అర్హులైన వారి జాబితాను ప్రదర్శిస్తా రు. ఆగస్టు 11,12న వెబ్ ఆప్షన్లు ఎంపిక చేసుకోవచ్చు. 18న సీట్లు కేటా యిస్తారు. 18 నుంచి 21 వరకు వచ్చినకాలేజీల్లోరిపోర్ట్‌చేయాల్సి ఉంటుంది.

## పోలీసులు రేవంత్‌రెడ్డికి

### కట్టు బానిసలుగా పనిచేస్తున్నారు కేటీఆర్ ఫైర్

**హైదరాబాద్:** తెలంగాణ పోలీసులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్లకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులు చేయాల్సిన పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు.(శనివారం జులై 26) హైదరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్వీ సభలో కేటీఆర్ ప్రసంగించారు. ఎవరూ సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారో కనుక్కోవడమే పోలీసుల పనిగా మారిందని విమర్శించారు. తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఘోరంగా ఉందని ఆరోపించారు. పోలీసుల మెడకాయపైన తలకాయ ఉన్న పనే చేస్తున్నారా అని నిలదీశారు. పోలీసులు అన్నం తింటున్నారా? గడ్డి తింటున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ పోలీసులు రేవంత్ రెడ్డి కట్టు బానిసలుగా పనిచేస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. అధికారం శాశ్వతం కాదని.. రేవంత్ బానిసలుగా పని చేస్తున్న ఒక్కో పోలీసు పేరు రాసి పెట్టుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులకి పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని లెక్కలు వడ్డీతో సహా కలిపి చెల్లిస్తామని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్ట్ ఆపేదాక తాము పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు మాజీ మంత్రి కేటీఆర్.తెలంగాణ నీటి వాట మనకి ఇచ్చిన తర్వాత ఎవరూ ఏ ప్రాజెక్ట్ కట్టుకున్నా



మనకి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రాజెక్ట్ కడుతా మంటే ఎలా? అని ప్రశ్నించారు. పోస్ట్ కార్డు, ఆన్‌లైన్ పిటిషన్ ద్వారా మన డిమాండ్ తెలియచేద్దామని అన్నారు. అన్ని ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నాయని.. తాము కూడా ట్యాపింగ్ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ఒప్పుకున్నారని గుర్తుచేశారు. అధికారులు ట్యాపింగ్ చేస్తే చేయొచ్చని రేవంత్‌రెడ్డి అన్నారని చెప్పారు. రేవంత్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే అధికారుల తప్పా? అని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే కేసీఆర్, కేటీఆర్‌లది తప్పా? అని ప్రశ్నించారు. కేసీఆర్ నాట్ల సమయంలో రైతుబంధు ఇస్తే... రేవంత్‌రెడ్డి ఓట్లప్పుడు ఇస్తున్నారని విమర్శించారు. మనకి సోషల్ మీడి సపోర్ట్ తప్పా.. ఏ మీడియా సపోర్ట్ లేదని చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో మన తడాఖాచూపెట్టాలనిమాజీమంత్రికేటీఆర్‌సూచించార

## కార్గిల్ విజయ్ దివస్

### అమర వీరులకు రాష్ట్రపతి, ప్రధాని నివాళి

**న్యూఢిల్లీ:** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ.. అమ ర జవాన్లకు నివాళులు అర్పించారు. నాటి యు ద్ధంలో పాక్‌పై విజయం కోసం జవానులు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి దాయకమని అన్నారు. ప్రధాని, రాష్ట్రపతితో పాటు త్రివిధ దళాధిపతులు కూడా అమర జవాన్‌లకు నివాళులు అర్పించారు. మాతృ భూమి కోసం ప్రాణాలు అర్పించిన వీర జవా న్‌లకు తాను నివాళులు అర్పిస్తున్నానని రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము ఎక్స్ వేదికగా స్పందిం చారు. దేశ సైనికుల ధైర్య సాహసాలు, సడలని పట్టుదలకు ఈ రోజు చిహ్నమని వ్యాఖ్యానిం చారు. వారి త్యాగాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు.ఈ సందర్భం గా ప్రధాని మోదీ కూడా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత మాత బిడ్డల ధైర్యసాహసాలు, త్యాగాలను ఈ రోజు గుర్తుకు తెస్తోందని అన్నారు. భారత్ సగర్వంగా తలెత్తు కునేలా జవాన్‌లు తమ జీవితాలను అంకితం చేశారని వ్యాఖ్యానించారు 1999లో పాక్‌పై యు ద్ధంలో విజయాన్ని, అమర జవానుల త్యా గాలను గుర్తు చేసుకుంటూ ఏటా జులై 26న భారత్‌లో కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వ హిస్తున్న విషయం తెలిసిందే. 1999 మేలో పాక్ సైనికులు ఉగ్రవాదుల వేషాల్లో భారత్‌లోకి చొరబడ్డారు. కార్గిల్ ప్రాంతంలోని ఎత్తైన భూభాగాలను తమ ఆధీనంలోకి తెచ్చుకు న్నారు. పాక్ ఆట కట్టించేందుకు భారత్ ఆపరే షన్ విజయ్‌ను ప్రారంభించింది. కఠిన వాతా వరణ పరిస్థితులకు ఎదురు నిలిచిన భారత అ ద్భుత పోరాట పటిమతో పాక్ సైని కులను తరి మి కొట్టి భారత్ భూభాగాలను స్వాధీనం చేసుకున్నారు.రెండు నెలల పాటు ఈ ఆప రేషన్ సాగింది. విజయం సాధి ంచామని భారత్ జులై 26న అధికారికంగా ప్రకటించింది. ఇక ఈ ఆపరేషన్ సందర్భంగా 527 మంది సైనికులుదేశంకోసం ప్రాణత్యాగం చేశారు.



## మాల్దీవులతో సంబంధాలు

### బలోపేతమవ్వడంపై భారత్ ఆసక్తి: ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ:**మాల్దీవులతో సంబంధాలను బలోపే తం చేయ డానికి భారత్ ఆసక్తిగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సామర్థ్య నిర్మాణానికి మద్దతు ఇవ్వడానికి కట్టుబడి భారత్ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. మాల్దీవుల పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ, శనివారం దేశ ఉపా ధ్యక్షుడు ఉజ్ హుస్సేన్ మహ్మద్, ఉపాధ్యక్షుడు హుస్సేన్ మహ్మద్ లతీఫ్ సహా పలువురు నేతలతో భేటీ అయ్యారు. భారత్-మాల్దీవుల మధ్య కీలక సంబంధాల అంశాలపై దృష్టి సారించారని తెలిపారు.' మౌలిక వసతులు, సాంకేతికత, వాతావరణ మార్పు, ఇంధనం వం టి అనేక రంగాల్లో మా దేశాలు సన్నిహితంగా పనిచేస్తున్నాయి. ఇది మన ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంది. రానున్న సంవత్సరాల్లో ఈ భాగస్వా మ్యం మరింతగా బలోపేతం చేసుకోవాలని ఆశిస్తున్నా' అని ప్రధాని మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.అలాగే మాల్దీవుల పార్ల మెంట్ స్పీకర్ అబ్దుల్ రహీం అబ్దుల్లాను కూడా ప్రధాని కలిశారు. వారితో భారత్- మాల్దీవుల మధ్య బలమైన స్నేహబంధం, అలాగే రెండు దేశాల పార్లమెంట్ మధ్య ఉన్న సన్నిహిత సబంధాల గురించి చర్చించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. మాల్దీవుల మాజీ అధ్యక్షుడు నషీద్‌ను ప్రధాని మోదీ కలుసుకున్నారు. ఇరుదేశాల మధ్య బలమైన స్నేహబంధానికి ఆయన ఎల్లప్పు డూ మద్దతుదారుగానే ఉన్నారని ప్రధాని మోదీ అన్నారు.భారత్ తో విడదీరాయని బంధం ఉంది : మొహమ్మద్ ముయిజ్జుభారత్, మాల్దీవులు మధ్య దౌత్య సంబంధాలకు అతీతంగా విడదీయరాని బంధం ఉందని మొహమ్మద్ ముయిజ్జు ఉద్ఘాటించారు.భారతీయులతో పాటు ప్రపంచవ్యాప్తంగా మిలియన్‌ల మంది ప్రజల గౌరవాభిమానాలు చూరగొన్న నేతగా ప్రధాని



నిలిచారని అన్నారు. అత్యధిక అనుకూల రేటింగ్స్ కలిగిన నేతగా ఉన్నారంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. బలమైన నాయకత్వం, ప్రపంచవ్యాప్తంగా గౌరవాభిమానాలు పొందే నేత సారథ్యంలో భారత్ భద్రంగా ఉందని కామెంట్ చేశారు. ఇరుదేశాల సుదీర్ఘ బంధానికి హిందూ మహా సముద్రమే సజీవ సాక్ష్యమన్నారు. మాల్దీవులు పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమైన ముయిజ్జు, భారత్ ఇస్తోన్న నిరంతర మద్దతు, స్థిరమైన స్నేహానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏడాదితో ఇరుదేశాల మధ్య దౌత్యసంబంధాలకు 60 పూర్తి అవుతోన్న నేపథ్యంలో ఉమ్మ డి చరిత్ర, శాశ్వత భాగస్వామ్యానికి రెండు దేశాల సంబంధాలు ప్రతిబింబంగా నిలుస్తాయని చెప్పారు. ఇరుదేశాల మధ్య శతాబ్దాల నాటి లోతైన సంబధాలు ఉన్నాయన్నారు. ఎలాంటి విపత్తులు, అండగా నిలిచిందని ముయిజ్జు కొనియాడారు. వేగంగా స్పందించి భారత్ ఆపన్నహస్తాన్ని ఆయన ప్రశంసించారు.

## భారీ నుంచి అతి భారీ వర్షాలు

**హైదరాబాద్,** వాతావరణ శాఖ రెండు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. అదేవిధంగా నిర్మల్, నిజా మాబాద్, జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. దీంతో ఈ జిల్లాల కు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.హైదరాబాద్‌లో జోరు వాన..హైదరాబాద్‌లో వర్షం జోరుగా కురుస్తున్నది. శనివారం ఉదయం నుంచి బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, పంజాగుట్ట, నాంపల్లి, కోఠి, మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, హయత్ నగర్, ఉప్పల్, సికింద్రాబాద్, అమీర్‌పేట, మా దాపూర్, ఫిల్మ్‌నగర్, కొండాపూర్, లింగంపల్లి, గచ్చిబౌలి, హైటెక్‌సిటీ, మణికొండ, నార్సింగ్, బండ్లగూడ, మెహిదీపట్నం, లంగర్ హౌస్, అత్తాపూర్, రాజేంద్రనగర్, కూకట్‌పల్లితోపాటు పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తున్నది. దీంతో రోడ్లపైకి వర్షపు నీరు చేరడంతో రాకపోకలు సాగించేందుకు నగర వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### రాహుల్ రెండో అంబేడ్కర్

## బీజేపీ స్ట్రాంగ్ కౌంటర్

**న్యూఢిల్లీ:** ఓబీసీ సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను పూర్తిగా అర్థం చేసుకోవడంలో తాను విఫలమయ్యానని, దానిని సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తున్నానని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తల్కటోరా స్టేడియంలో చేసిన వ్యాఖ్యలపై ఆసక్తకరమైన చర్చ జరుగుతోంది. రాహుల్‌కు కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్ మద్దతుగా నిలిచారు. ఓబీసీలకు 'రాహుల్ రెండో అంబేడ్కర్' అని ఆయన అభివర్ణించారు. ఈ నేపథ్యంలో ఉదిత్ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పించింది. రాహుల్‌ను రెండో అంబేడ్కర్‌గా అభివర్ణించడం దళితులను, సంఘసంస్కర్త-రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను అవమానించడమేనని పేర్కొంది.రాహుల్ మాట్లాడుతూ, 2004 నుంచి తాను రాజకీయాల్లో ఉంటున్నానని, అయితే ఓబీసీ సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను తాను పూర్తిగా అర్థం చేసుకోడంలో చారిత్రా త్మకంగా విఫలమయ్యానని అంగీకరించారు. వ్యవసాయ ఉత్పత్తి, మౌలిక సదుపాయాల అభివృద్ధి సహా దేశ ఉత్పాదక శక్తికి ఓబీసీలు ప్రాతినిధ్యం వారికి తగిన గుర్తింపు, ప్రతిఫలం లభించడం లేదన్నారు.



# విద్య,వైద్య రంగాల్లో మౌలిక మార్పులకు శ్రీకారం



## - కలెక్టర్ తో కలిసి ఆన్ లైన్ తరగతులు ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**కరీం నగర్ జూలై 26, మెదక్ టుడే:**
విద్య, వైద్య రంగాల్లో మౌలిక మార్పులకు రాష్ట్రంలోని ప్రజాప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఇల్లంతకుంట మండలం రహింఖాన్ పేట గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ తరగతులను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తోందని చెప్పారు. అందులో భాగంగానే పాఠశాలల్లో ముఖ్యంగా మోడల్ స్కూళ్లల్లో ఆన్ లైన్ తరగతులపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగానే ఆన్ లైన్ తరగతులు ప్రారంభిస్తున్నామన్నారు. ఈ నూతన విధానం ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థం చేసుకోవడమే కాకుండా సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. ఒక పాఠాన్ని మళ్లీ వినేందుకు వీలుకలుగు తుందని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుంటూ భవిష్యత్తును నిర్దేశించు కోవాలన్నారు.సిరిసిల్ల జిల్లాలో పిల్లలకు ఆన్ లైన్ తరగతుల ద్వారా



ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేందుకు కలెక్టర్ ప్రత్యేక చోరువ చూపిస్తున్నారంటూ ఎమ్మెల్యే కొనియాడారు. మోడల్ స్కూల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని విజయవంతం కావాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. సెలవు రోజుల్లో విద్యార్థులకు పూర్తిగా ఆటలకే పరిమితం కాకుండా చదువు కోసం కొంత సమయం వెచ్చించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సూచించారు. గ్రాడ్యుయేషన్ మంచి పై చదువులకు వెళ్లాలంటే ప్రవేశ పరీక్ష రాయాల్సి ఉంటుందని అన్నారు. కష్టపడి చదివే విద్యార్థులు భవిష్యత్తులో బాగుపడతారని, మంచి జీవితాన్ని గడపగలుగుతారన్నారు.మోడల్ స్కూల్ లో విద్యార్థులకు కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి విద్యార్థులకు గణితం, తెలుగు, అకౌంటింగ్ ఇంగ్లీష్ పాఠాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి వారి నుండి సమాధానాలు రాబట్టారు. అలాగే విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఆన్ లైన్ తరగతుల ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధంరాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, పేదలు అధికంగా ఉండే ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే పిల్లలకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా ఆన్ లైన్ తరగతుల ద్వారా ఉచితంగా శిక్షణ అందిస్తున్నామన్నారు.ఆన్ లైన్ తరగతుల్లో దేశంలోని నిపుణులైన ఉపాధ్యాయులచే పిల్లలకు బోధన జరుగుతుందని, ఢిల్లీ లో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికతను వినియోగించుకుని సిరిసిల్ల జిల్లాలోని విద్యార్థులకు కూడా అందిస్తున్నామని చెప్పారు. ప్రతి రోజు కనీసం 2 గంటల పాటు ఆన్ లైన్ కోచింగ్ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థి జీవితంలో 10,11,12వ తరగతులు అత్యంత కీలకమని. దీనిని సద్వినియోగం చేసుకుంటే జీవితం బాగుంటుందని అన్నారు. కాలిక్యులస్, ఆర్గానిక్ ఫార్మింగ్, ఎలక్ట్రో మ్యాగ్నెటిసమ్ వంటి ముఖ్యమైన పాఠ్యాంశాలను కాన్సెప్ట్ పక్కాగా నేర్చుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఆన్ లైన్ తరగతులలో సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం ఉందని, ప్రతి విద్యార్థి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం కల్పించిన ఆన్ లైన్ తరగతులు శిక్షణ సౌకర్యం విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్ కు మంత్రి పొన్నం అభినందనఆన్ అకాడమీ ద్వారా విద్యార్థులకు ఆన్ లైన్ శిక్షణా తరగతులు నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణాశాఖామాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రత్యేకించి అభినందించారు. ఏ జిల్లాలో లేనివిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆన్ లైన్ తరగతుల నిర్వహిస్తున్నారని తెలుసుకున్న మంత్రి కలెక్టర్ కు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. దివ్యాంగురాలికి చేయూత దివ్యాంగుల ఆర్థిక పునరావాసం కింద డి.భాగ్యలక్ష్మి అనే మహిళకు ఆర్థిక చేయూతనందించారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో బ్యాంగిల్, కంగన్ హాల్ పెట్టుకోవడం కోసం రూపాయలు 50,000 రూపాయల రుణం మంజూరు కాగా, ఆ చెక్కును భాగ్యలక్ష్మికి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఇల్లంతకుంట తహసీల్దార్ ఎంపీ ఫారుఖ్, మండల అభివృద్ధి అధికారి వై.శశికళ, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎనగందుల ప్రసాద్, పార్టీ నాయకులు పసుల వెంకటి, పాశం రాజేందర్ రెడ్డి, ఆకుల సత్యం, సురేందర్ రెడ్డి, బత్తిని నారాయణ తోపాటు కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వీడని వానలతో జాగ్రత్త ఎస్ ఐ



**పాపన్నపేట, జులై, 26, మెదక్ టుడే న్యూస్:** వీడని వానలతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పాపన్న పేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. మంజీరా నదికి వరదలు వస్తున్నందున పశువుల, కాపరులు, రైతులు, కూలీలు, ఇతరు లెవరు అటు వైపు వెళ్ళొద్దన్నారు . మస్త్య కారులు చేపల వేటకు వెళ్ల వద్దని చెప్పారు.వర్షం పడే సమయం లో విద్యుత్ స్తంభాల క్రింద నిలబడో ద్దని, కరెంట్ వైర్లు ముట్టు కోవద్దని సూచించారు. వ్యవసాయ దారులు ముందు జాగ్రత్తలు తీసుకోకుండా, స్టార్టర్ డబ్బులు, కేబుల్, సర్వీస్ వైర్లు ముట్టు కోవద్దని చెప్పారు.శిథిల మైన ఇళ్లలో ఉండొద్దన్నారు. ఎక్కడ ప్రమాదం జరిగినా వెంటనే 100 నెంబర్ కు గానీ, పోలీస్ స్టేషన్ గాని సమాచారం ఇవ్వాలని సూచించారు.

# బాధితులకు చోరవాణిలు అప్పగింత




**పాపన్నపేట,జులై,26, మెదక్ టుడే న్యూస్:**సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు సంబంధించిన ఏడు సెల్ ఫోన్లు రికవరీ చేసి వారికి అప్పగించినట్లు పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ, వీటిని సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేశామన్నారు.ఇప్పటివరకు తాము 300 కు పై చిలుకు సెల్ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించామన్నారు. అయితే ఎవరైనా సెల్ ఫోన్లు పోగొట్టుకుంటే వెంటనే పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఎస్సై సూచించారు. తమ సెల్ఫోన్లను ఎస్ఐ వెంటనే రికవరీ చేయడం పట్ల బాధితులు హర్షం వ్యక్తం చేశారు.

# ఈనెల 28వ మెదక్ లో జరిగే మందకృష్ణ మాదిగ సభని విజయవంతం చేయండి మెదక్ జిల్లా ఇన్చార్జ్ బొజ్జ సైదులు మాదిగ పిలుపునిచ్చారు

**మెదక్.. హావేలీ ఘనపూర్ మండలం జులై 26**
**మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
మెదక్ జిల్లా హావేళ్ళి ఘణపూర్ మండలంలో శుక్రవారం రోజు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా ఇంఛార్జి లు బోజ్జ సైదులు మాదిగ బుంజూరు విజయ్ మాదిగ లు మాట్లాడుతూ పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఈ నేల 28 వ తేదీన మెదక్ జిల్లా కేంద్రంలోని సాయిబాలజీ గార్డెన్ లో వికలాంగులకు, వృద్ధులు,వితంతులు,చేనేత కార్మికులు బీడి కార్మికులకు ఆగస్ట్ మొదటి వారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ని రెండు వేల పించన్ ను నాలుగు వేలు, వికలాంగులకు ఆరువేల రూపాయలు పించన్ లను పెంచాలాని డిమాండ్ చేశారు.ఈనేల 28వ తేదీన మెదక్ లో వికలాంగులు వృద్ధులు వితంతుల తో సాయి బాలాజీ గార్డెన్ లో మహాసభ విజయవంతం చేయాలని అలాగే ఆగస్టు 13వ తేదీనే హైదరాబాదులో జరిగే వికలాంగుల వృద్ధులు వితంతువులు చేనేత కార్మికులు బీడీ కార్మికులు సింహా




గర్జన మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు అశ్రగల్ల బాలరాజ్ మాదిగ ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి మలిశెట్టి రవి మాదిగ హవేలీ ఘనపూర్ మండల అధ్యక్షులు మాదిగి సంజీవ్ మాదిగ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మెదక్ జిల్లా కన్వీనర్ కందారం రాజు మాదిగ ఆవేలి ఘనపూర్ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు దేవయ్య శీను రాజు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం ఉపాధ్యక్షులుగా కల్లూరి హనుమంతరావు





**మెదక్ జులై 26 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం ఉపాధ్యక్షులుగా మెదక్ జిల్లా శివ్వంపేట మండలానికి చెందిన కల్లూరి హనుమంతరావు పటేల్ నియమితులయ్యారు. శనివారం రాష్ట్ర మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు పుట్టం పురుషోత్తంరావు పటేల్ నియామక పత్రాన్ని అందజేశారు. తనను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడితో పాటు సంఘ ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హనుమంతరావు పటేల్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపుల బలోపేతాని కృషి చేస్తానన్నారు. హన్మంతరావు నియామకం పట్ల ప్రముఖ నేతలు, సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# వార్షిక తనిఖీలలో భాగంగా శనివారం టేక్మాల్ పోలీసు స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పి డి. వి. శ్రీనివాస రావు



**మెదక్.. టేక్మాల్ మండలం జులై 26 మెదక్ టుడే న్యూస్**
అంకిత భావంతో విధులు నిర్వహించాలి.
సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉంటే ప్రతి శుక్రవారం తెలియజేయాలన్నారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవువిధులలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సిబ్బందికి రివర్డు, అవార్డులు అందజేస్తామ్మన్నారు.పోలీస్ స్టేషన్ ఆవరణ పరిసరాలను పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్ ను పరిశీలించారు. సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. విధి నిర్వాహణలో అంకిత భావంతో పని చేయాలన్నారు. సిబ్బంది ఎవరికీ కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వర్తిస్తూ.. ప్రతి రికార్డును ఆన్లైన్ నందు అప్డేట్ చేయాలని, వర్టికల్ వారిగా రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్) లో నమోదైన కేసుల యొక్క వివరాలను పొందుపరచాలన్నారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ అందుబాటులోనికి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్ – 2.0, పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్, టీఎస్–కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ–సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ, సీడీఆర్, సిఇఐఆర్ పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ ఓన్ కెమెరాల వంటి అన్ని రకాల సాఫ్ట్వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, నేరాల నియంత్రణలో కీలకంగా వ్యవహించాలని సిబ్బందికి ఆదేశించారు.స్టేషన్ రికార్డులైన పార్ట్ 1 – 5 పెండింగ్ లేకుండా



చూడాలని, పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, లాంగ్ పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సైబర్ నేరాల గురించి, వివిధ స్కూల్స్ కళాశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ నిర్వహించాలని అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్ ను తనిఖీ చేయాలని, అదేవిధంగా డైల్ –100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలని, సూచించారు. స్టేషన్ పరిధిలో గల రౌడీ, సస్పెక్ట్, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి రికార్డులలో నమోదు చేసుకోవాలని సుచించారు.లి సిబ్బందికి డ్యూటీ పరంగా లేదా వ్యకిగతంగా నైన ఎలాంటి సమస్య ఉన్న నేరుగా ప్రతి శు క్రవారం జిల్లా పోలీస్ కార్యాలయనికి వచ్చి కలవోచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ డియస్పి . డి. ప్రసన్న కుమార్ మరియు అల్లాదుర్గ్ సీఐ శ్రీమతి రేణుక మరియు డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ శ్రీ.మధు సూదన్ గౌడ్ ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి గారు మరియు టేక్మాల్ ఎసై రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# హవేలీ ఘన్పూర్ మండలం దూప్ సింగ్ తండా వాగును సందర్శించిన మెదక్ ఆర్డీవో రమాదేవి.



**మెదక్ జులై 26 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** శనివారం మెదక్ ఆర్డిఓ రమాదేవి హవేలీ ఘన్పూర్ మండలం ధూప్ సింగ్ తండా భారీ నీటి ప్రవాహం కారణంగా వాగు పొంగిపొర్లింది. ఆర్డీవో రమాదేవి రెవిన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ భారీ నీటి ప్రవాహం కారణంగా వాగు పొంగిపొర్లుతుందని ప్రస్తుతం దూప్ సింగ్ తండాకు చేరుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని ఉపయోగిస్తున్నారు.అని తెలిపారు .వంతెన దగ్గర హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని, పరిస్థితిని నిశితంగా పరిశీలించాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే వెంటనే నివేదించాలని పంచాయతీ కార్యదర్శిని ఆర్డీఓ ఆదేశించారు. ఆర్డిఓ వెంట హవెలి ఘనపూర్ తాసిల్దార్ సింధు రేణుక మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆబేద్ ఉన్నారు

# థాయ్-కంబోడియా సరిహద్దుల్లో ఘర్షణలు

## తీవ్రతరం ఇండియన్ ఎంబసీ కీలక అడ్వైజరీ


**థాయ్‌లాండ్ :** కంబోడియాలో యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. సరిహద్దుల పొడవున అనేక ప్రాంతాల్లో ఇరుదేశాలకు చెందిన సైనికుల మధ్య భీకర ఘర్షణలు చెలరేగాయి . ఈ భీకర ఘర్షణల్లో ఓ థాయ్ సైనికుడితోసహా 16 మంది మరణించారు. 15 మంది సైనికులతోసహా 46 మంది గాయపడ్డారు. సరిహద్దుల నుంచి 1.38 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు థాయ్ సైన్యం ప్రకటించింది. ఇరు దేశాల సైనికుల దాడులతో సరిహద్దు ప్రాంతాల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. థాయ్‌లాండ్‌తో కొనసాగుతున్న సైనిక ఘర్షణ నేపథ్యంలో కంబోడియాలోని భారత రాయబార కార్యాలయం కీలక అడ్వైజరీ జారీ చేసింది. థాయ్-కంబోడియా సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కంబోడియాలో నివసిస్తున్న భారత ప్రజలు సరిహద్దులవైపు ప్రయాణించొద్దని సూచించింది. ఏదైనా అవసరమైతే రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొంది. ఇందుకోసం హెల్ప్‌లైన్ నంబర్లను కూడా




పంచుకుంది. ఏదైనా అవసరమైతే 0855 92881676 నంబర్‌ను సంప్రదించాలని సూచించింది. లేదంటేకు మెయిల్ చేయొచ్చని పేర్కొంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. గురువారం తెల్లవారుజామున ప్రారంభమైన ఘర్షణలు శుక్రవారానికి ఉధృతం కాగా రెండు దేశాలు తగ్గేందుకు ఏమాత్రం సిద్ధంగా లేవు. వాతావరణం ఇరు దేశాలు తమ రాయబారులను పరస్పరం బహిష్కరించాయి. తాజా పరిస్థితుల నేపథ్య ంలో కంబోడియా సరిహద్దుల్లోని 8 జిల్లాల్లో ఎమర్జెన్సీ విధించిన థాయ్‌లాండ్. వాతావరణం ప్రభావిత ప్రాం తాల్లో మార్షల్ లా కూడా విధించింది. సంక్షోభంపై చర్చించేందుకు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అత్యవసర సమావేశానికి పిలుపునిచ్చింది. అమెరికా, చైనా, ఆసియన్ ప్రస్తుత అధ్యక్షురాలు మలేషి యాతోసహా అంతర్జాతీయ జోక్యాన్ని థాయ్‌లాండ్ వ్యతిరేకించింది.

# టెర్మినల్ 2 వద్ద బాంబు అమర్చాం

## ముంబై ఎయిర్‌పోర్ట్‌కు వరుస బాంబు బెదిరింపులు



**ముంబై :** దేశంలో వరుస బాంబు బెదిరింపులు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా ముంబై ఎయిర్‌పోర్ట్‌కు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. శనివారం ఉదయం ముంబై పోలీసులకు ఫోన్ చేసిన ఆగంతకులు ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పేలుడు సంభవిస్తుందంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. విమానాశ్రయం టెర్మినల్ 2 వద్ద బాంబు అమర్చామని, త్వరలో పేలుతుందంటూ ముంబై పోలీసు కంట్రోల్ రూమ్‌కు మూడు వేర్వేరు నంబర్ల నుంచి ఫోన్‌కాల్స్ వచ్చాయి. బెదిరింపు ఫోన్‌కాల్స్‌తో అప్రమత్తమైన పోలీసులు భద్రతా చర్యలు ముమ్మరం చేశారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో ఎయిర్‌పోర్ట్ వద్దకు చేరుకొని తనిఖీలు చేపట్టారు. అయితే, గంటల తరబడి తనిఖీలు చేసినా ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అస్సాం-పశ్చిమ బెంగాల్ సరిహద్దు సమీపంలో యాక్టివ్‌గా ఉన్న మొబైల్ నంబర్ల నుంచి ఈ కాల్స్ వచ్చినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. దీంతో కాల్ చేసిన వారిని గుర్తించేందుకు, బెదిరింపుల వెనుక ఉన్న ఉద్దేశాన్ని తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# మాజీ సీఎం ఈపీఎస్ సరికొత్త పంథా

**చెన్నై:** రాష్ట్ర ఓటర్లను ఆకట్టుకునేలా అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి, మాజీముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి 'దోపిడీలు-దొంగలు', 'సత్యం కోసం-స్వేచ్ఛ కోసం'అనే కొత్త ప్రచార పథకానికి శ్రీకారం చుట్టారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రప్రజలకు ఇచ్చిన హామీల్లో డీఎంకే ప్రభుత్వం 99 శాతం నెరవేర్చకుండా ప్రజలకు మొండి చెయ్యి చూపించిందన్న పదాలతో కూడిన లోగోను ఆయన ఆవిష్కరించారు. 2026 అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ప్రజలను కలుసుకుని డీఎంకే ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేలా ఈ నెల 7న కోవై జిల్లా మేట్టుపాళయం నుంచి తన ప్రచార యాత్ర ప్రారంభించిన ఈపీఎస్ ప్రస్తుతం పుదుకోట జిల్లాల్లోని నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా 2021 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే ఇచ్చిన 525 హామీల్లో నెంవేర్చని 10 హామీల గురించి ప్రజలకు వివరించేలా రూపొందించిన లోగోను పుదుకోట రోడ్‌షోలో ఆవిష్క రించారు. అనంతరం తాను చేపట్టిన వినూత్న ప్రచారం గురించి ప్రజల కు



వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను చేపట్టిన 'మక్కళై కాప్పోం-తమిళగత్తై మీడ్పోం' ప్రచారం ప్రజల అండదండలు, మిత్రపక్షాల మద్దతుతో విల్లుపురం, కడ లూరు, పెరంబలూరు, అరియలూరు, తిరువారూర్, నాగపట్నం, తంజావూరు జిల్లాల్లోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో విజయవంతంగా సాగిందన్నారు. గత అన్నాడీఎంకే ప్రభుత్వ హ యాంలో విద్యార్థులకు ల్యాప్‌ట్యాపలు పంపిణీ చేశామని, అదే విధంగా ఉన్నత విద్యలో చేరి చదువుకునేందుకు బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు మంజూరు చేయించామని, అయితే ఈ నాలుగేళ్ళలో డీఎంకే ప్రభుత్వం ఆ పథకాలను నిలి పివేసిందన్నారు. గ్రామ పంచాయతీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన సీఎం స్టాలిన్ ప్రభుత్వం సొంత తోటల్లో నిర్మించుకునే ఇళ్లకు కూడా అనుమతి పొందాలని, లేనిపక్షంలో వాటికి సీలు వేయాలని ఆదేశాలివ్వడం, సరికాదని, ఇప్పటివరకు ఆచరణలో లేని ఈ సంఘటనపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రిసీడియం కార్యదర్శి, మాజీ మంత్రి, పుదుకోట ఎమ్మెల్యే డా.సి.విజయ్‌భాస్కర్, మాజీఎమ్మెల్యే నెడుంచెళియన్‌లతో పాటు యువజన, కార్మిక తదితర విభాగాలకు చెందిన నిర్వాహకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు

# మావోయిస్టులకు ఎదురుదెబ్బ

## ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు హతం

**రాంచీ:** భద్రతా బలగాల కౌంటర్ ఇన్సర్జెన్సీ ఆపరేషన్‌లో మావోయి స్టులకు మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జారా?ండ్ లోని గుమ్లా జిల్లా ఘాగ్రా అడవుల్లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య శనివారం ఉదయం జరిగిన ఎదురె దురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు చనిపోయారు. వీరిని నిషేధిత సీపీఐ (మావోయిస్ట్) చీలిక వర్గమైన జారా?ండ్ జన్ ముక్తి పరిషత్ (జేజేఎంపీ)కి చెందిన వారిగా గుర్తించిట్టు అధికారులు తెలిపారు. ఆపరేషన్ కొనసాగుతున్నందున పూర్తికాగానే మరిన్ని వివరాలు తెలియజేస్తామని జారా?ండ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఆపరేషన్స్) మిచెల్ ఎస్ రాజ్ చెప్పారు. ఘాగ్రా అడవుల్లో మావోయిస్టులు సంచరిస్తున్నారనే ఇంటెలిజెన్స్ సమాచారంతో జారా?ండ్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో కూడిన భద్రతా బలగాలు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాయి. బలగాల రాకను గుర్తించిన మావోయిస్టులు కాల్పులకు దిగడంతో ఇరువైపులా సుదీర్ఘంగా కాల్పులు చోటుచేసుకున్నాయి. భద్రతా బలగాల వైపు ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్టు సమాచారం లేదు. కాగా, బొకారో జిల్లాలో పది రోజుల క్రితం జరిగిన ఎన్‌కౌంటర్ అనంతరం శనివారంనాడు ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. జూలై 16న గోమియా పోలీస్ స్టేషన్ పరిధిలోని బిరహోడేరా అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో రూ.5 లక్షల రివార్డు ఉన్న ఒక మావోయిస్టుతో పాటు సీఆర్‌పీఎఫ్ జవాను ఒకరు మృతిచెందారు.

# సిద్ధరామయ్య, డీకే ప్రత్యేక అధికారుల మధ్య బాహాబాహీ

**న్యూఢిల్లీ:** ముఖ్యమంత్రి మార్పు జరగనుందనే ప్రచారం కర్ణాటకలో ఓవైపు వేడి పుట్టిస్తుంటే.. తాజాగా ఢిల్లీలోని కర్ణాటక భవన్‌లో మరో కీలక ఘటన వెలుగుచూసింది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ల ప్రత్యేక అధికారులు ఘర్షణకు దిగినట్టు తెలుస్తోంది. సిద్ధరామయ్య అసిస్టెంట్ రెసిడెంట్ కమిషనర్, స్పెషల్ ఆఫీసర్ సి.మోహన్ కుమార్, డీకే శివకుమార్ ప్రత్యేక అధికారి హెచ్. ఆంజనేయ మధ్య మాటల యుద్ధం దాడులకు దారితీసిందని తెలుస్తోంది. తనపై మోహన్ కుమార్ షూతో దాడి చేసినట్టు ఆంజనేయ ఆరోపించారు. రెసిడెంట్ కమిషనర్ ఇంకోంగ్లా జమీర్‌కు ఆంజనేయ ఫిర్యాదు చేయడం, మోహన్ కుమార్‌పై చర్య తీసుకోవాలని కోరడంతో ఈ విషయం వెలుగుచూసింది. 'నన్ను షూతో కొట్టారు. నా గౌరవానికి, ప్రతిష్ఠకు భంగం కలిగించారు.



ఆయన (కుమార్)పై క్రిమినల్ విచారణ జరిపించండి' అని ఆంజనేయ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా, తనకు ఫిర్యాదు అందిన విషయం నిజమేనని జమీర్ ధ్రువీకరించారు. జూలై 22న ఫిర్యాదు అందిందని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రూప్-బి అధికారి అయిన ఆంజనేయ తన ఫిర్యాదులో తన విధులను ఒక క్రమపద్ధతిలో కుమార్ అడ్డుకుంటున్నట్టు పేర్కొన్నారు. ఆఫీసు ఛాంబర్‌లో అందరి కళ్లముందు చెప్పుతో కొడతానని బెదిరించినట్టు తెలిపారు. ఉప ముఖ్యమంత్రికి ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహిస్తున్న తాను వ్యక్తిగత భద్రతపై ఆందోళన చెందుతున్నట్టు చెప్పారు. తనకు ఏదైనా జరిగితే దానికి కుమార్ బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో కూడా కుమార్ సర్వీస్ రికార్డులు చూస్తే ఎంఎం జోషిని కొట్టారని, అధికారులకు ఏమాత్రం ఆయన గౌరవం ఇవ్వడని, సీఎం స్పెషల్ ఆఫీసర్ అనే ఇగో ఆయనకు ఉందని ఆరోపించారు.

# కరెంట్ విషయంలో రైతులు, ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**మెదక్? విద్యుత్తు శాఖ ఎస్?ఈ నారాయణ నాయక్?**

**మెదక్ జులై 26 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**




ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురవడం, ఈదురుగాలులు వీస్తున్నందున కరెంట్ విషయంలో రైతులు, ఇతర విద్యుత్తు వినియోగదారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని మెదక్ విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్? ఇంజనీర్? (ఎస్?ఈ) నారాయణ నాయక్? తెలిపారు. జిల్లాలోని ఆయా పట్టణాలు, గ్రామాల్లోని ఇళ్ళల్లో, పొలాల వద్ద కరెంట్? పరికరాలను తడిచేతితో తాకరాదన్నారు. అలాగే కరెంట్? పోల్స్?ను కూడా ఎవరూ ముట్టుకోవద్దని... ఎక్కడైనా కరెంట్? తీగలు తెగిపడితే వెంటనే ఆ ప్రాంతంలోని ఆఫీస్?, లైన్?మన్?, ఏఈలకు సమాచారం అందించాలన్నారు. ఈ విషయంలో ప్రజలు ఎలక్ట్రిసిటీ అధికారులు, సిబ్బందికి సహకరించాలని కోరారు

# టీఆర్ఎఫ్‌ను ఉగ్రసంస్థగా ప్రకటించిన అమెరికా

## ఎలాంటి అభ్యంతరం లేదన్న పాక్




**పహల్గాం :** ఉగ్రదాడికి పాల్పడిన పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే నిషేధిత ఉగ్రసంస్థ లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌ను అగ్రరాజ్యం అమెరికా ఉగ్రసంస్థగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, అమెరికా నిర్ణయంపై పాక్ తాజాగా స్పందించింది. టీఆర్ఎఫ్‌ను ఉగ్రసంస్థగా ప్రకటించడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఈ మేరకు పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ వెల్లడించారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియోతో ఇషాక్ దార్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాక్ మంత్రి మాట్లాడుతూ.. 'టీఆర్ఎఫ్‌ను ఉగ్రసంస్థగా ప్రకటించే సార్వభౌమాధికారం అమెరికాకు ఉంది. యూఎస్ నిర్ణయంతో మాకు ఎలాంటి సమస్యా లేదు. వారి ప్రమేయం ఉందని ఆధారాలు ఉంటే అలా చేయొచ్చు. మేము స్వాగతిస్తాము' అని వాషింగ్టన్ డీసీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఇషాక్ దార్ పేర్కొన్నారు. అయితే, టీఆర్ఎఫ్‌కు లష్కరే తోయిబాకు ముడిపెట్టడం మాత్రం తప్పని స్పష్టం చేశారు. ఆ సంస్థను తాము కొన్ని సంవత్సరాల క్రితమే కూల్చేశామన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు నరమేధం సృష్టించిన విషయం తెలిసిందే. బైసరాన్ వ్యాలీలో పర్యాటకులే లక్ష్యంగా విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన దేశం మొత్తాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ మారణహోమానికి తామే బాధ్యులమని 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' ప్రకటించుకున్న విషయం తెలిసిందే. ఈ దాడి తర్వాత టీఆర్ఎఫ్‌ను అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. ఇదీ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ చరిత్ర.. టీఆర్ఎఫ్.. ది రెసిస్టెన్స్ ఫ్రంట్ . ఇది పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే నిషేధిత ఉగ్రసంస్థ లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత ఇది ఆవిర్భవించింది. కశ్మీర్‌కు 2019 ఆగస్టులో ప్రత్యేక హోదా ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ సమయంలోనే ది రెసిస్టెన్స్ ఫ్రంట్ పుట్టుకొచ్చింది. పాకిస్థాన్‌లోని కరాచీ కేంద్రంగా టీఆర్ఎఫ్ పనిచేస్తుంది. హిజ్బుల్ ముజాహిదీన్, లష్కరే తోయిబాకి చెందిన ఉగ్రవాద కమాండర్లు ఈ సంస్థను ఏర్పాటు చేయగా, ప్రస్తుతం ఎల్ఈటీకి అనుబంధంగా టీఆర్ఎఫ్ ఉగ్ర కార్యకలాపాలను కొనసాగిస్తున్నది. సాజిద్ జాట్, సజ్జద్ గుల్, సలీమ్ రెహ్మాని లాంటి వారు దీంట్లో నేతలుగా ఉన్నారు. వీళ్లంతా ఒకప్పుడు లష్కరే తీవ్రవాదులు. లష్కరేతో పాటు ఇతర ఉగ్ర గ్రూపుల నుంచి దృష్టి మళ్లించేందుకు తాజా దాడుల్ని తాము చేస్తున్నట్లు టీఆర్ఎఫ్ చెప్పుకుంటోందని వాదనలు వినిపిస్తున్నాయి. సోషల్‌మీడియా ద్వారా సైకలాజికల్ మైండ్ గేమ్ పోస్టులు, వీడియోలతో యువతను ప్రభావితం చేయడం టీఆర్ఎఫ్ సభ్యులకు వెన్నతో పెట్టిన విద్య. అలా బ్రెయిన్ వాష్ అయిన యువతతో ఉగ్ర కార్యకలాపాలను సాగిస్తూ.. ఉగ్ర దాడులకు స్కెచ్ వేయడం టీఆర్ఎఫ్ పని.

# నేత్రదానంపై అపోహలు వీడండి

**..నేత్రదానంతో ఇద్దరు అంధులకు వెలుగులు**

**..నేత్రదాత కుటుంబానికి అభినందన పత్రం అందజేత**



**మెదక్ జిల్లా,చిన్నశంకరంపేట.జూలై26.(మెదక్ టుడే):-** నేత్రదానంపై అపోహలు వీడి, ప్రతి ఒక్కరూ మరణానంతరం నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రదాన కార్యదర్శి చోడవరం లింగమూర్తి పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా చందంపేట గ్రామానికి చెందిన అప్పాలశెట్టి గాండ్ల కాశీపతి ఈ నెల 15న అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేసి ఇద్దరికీ చూపును ప్రసాదించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం వారి నివాసంలో నేత్రదాత సంస్మరణ సభను, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రదాన కార్యదర్శి చోడవరం లింగమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి మృతునికి నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... నేత్రదానం, అవయవ, దేహదానంపై అవగాహన కల్పించారు. కుటుంబ పెద్ద మరణించిన విషాదంలో కూడా నేత్రదానం చేసి అందరికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. అనంతరం మృతుని కుమారుడు కోడలు జగన్ వీణ,కూతురు జయశ్రీ,అన్నపూర్ణ, అల్లుడు కూతురు లక్ష్మణ్ భవాని కి సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జూపల్లి నరేష్ ,కోశాధికారి చోడవరం పరమేశ్వరు ,రాష్ట్ర నాయకులు ,నాగభూషణం , ప్రభులింగం ,బాల నాగేశ్వర్, పబ్బ పరమేశ్వర్ ,సుంకరనేని శంకర్ ,వనపర్తి రాజలింగం ,అధ్యాపకులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఆక్రమణను అడ్డుకోవాలని ఐరోపా దేశాలకు పిలుపు

**అమెరికా:** స్కాట్‌లాండ్ పర్యటనలో ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వలసలపై మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. వలసల కారణంగా ఐరోపా పతనమవుతోందని అన్నారు. ఈ విషయంలో ఐరోపా దేశాలు దిద్దుబాటు చర్యలకు దిగాలని అన్నారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఐరోపా అనేదే ఉండదని హెచ్చ రించారు. ఈ దారుణ ఆక్రమణను ఐరోపా దేశాలు అడ్డుకో వాలని పిలుపునిచ్చారు. కొందరు నాయకులు వలసలను అడ్డు కునే ప్రయత్నం చేసినా వారికి తగిన గుర్తింపు రాలేదని అన్నారు. ఈ సందర్భంగా వలసలను అడ్డుకునేందుకు తను చేపట్టిన చర్యల గురించి కూడా ట్రంప్ ప్రస్తావించారు. అమెరికా-మెక్సికో సరిహద్దు గోడ గురించి గొప్పగా చెప్పుకున్నారు. 'గత నెలలో ఒక్కరు కూడా అమెరికాలోకి



కాలుపెట్టలేదు. అమెరికాలో ఉంటున్న అనేక మందిని వెనక్కు కూడా పంపించాము' అని ఆయన ఘనంగా చెప్పారు. ఐక్యరాజ్య సమితి 2020 నాటి గణాంకాల ప్రకారం, ఐరోపాలో 87 మిలియన్‌ల మంది అంతర్జాతీయ వలసదారులు నివసిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ట్రంప్ బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో సమావేశం కానున్నారు. ఆ తరువాత ఐరోపా పర్యటనలో భాగంగా యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్‌తో కూడా సమావేశమవుతారు. రెండో పర్యాయం అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ ట్రంప్ వలసలపై ఉక్కుపాదం మోపుతున్న విషయం తెలిసిందే. అక్రమ వలసదారులను వారి స్వదేశాలకు పంపించేందుకు వీలుగా దేశ చరిత్రలోనే అతిపెద్ద డిపోర్టేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా వేల మంది ఏలియన్స్‌ను అమెరికా నుంచి పంపేశారు. అయితే, ఈ చర్యలకు తీవ్ర ప్రతిఘటన మొదలైంది. అనేక మంది వలసదారులు వీధుల్లోకి వచ్చి ట్రంప్ చర్యలపై పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..